# కైసర్‌నగర్ వాసుల కష్టం ఎప్పటికి తీరేను

**చినుకు పడితే చాలు.. బైపాస్ రోడ్డుపై నరకయాతన..!**

**తాత్కాలిక చర్యలు కాదు.. శాశ్వత పరిష్కారం కావాలని కాలనీవాసుల డిమాండ్..!**

**భూ ఆక్రమణలతో రోడ్డు వెడల్పు తగ్గిందంటున్న స్థానికులు..!**

**షాపూర్--గండి మైసమ్మ బైపాస్‌పై ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకూ తీవ్రం..!**



**తెలుగు జ్యోతి న్యూస్ కైసర్ నగర్ : జూన్ 13** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కైసర్‌నగర్ ప్రాంత ప్రజలు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న రహదారి, డ్రైనేజీ సమస్యలు వర్షాకాలం రాగానే మరింత తీవ్రంగా మారుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లపై నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కైసర్‌నగర్‌ను షాపూర్, గండి మైసమ్మ ప్రాంతాలతో అనుసంధానించే బైపాస్ రహదారి కావడంతో వాహనాల రద్దీ అధికంగా ఉండి ట్రాఫిక్ సమస్యలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, వర్షపు నీరు వెళ్లే మార్గాలు సక్రమంగా లేకపోవడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం వల్ల రోడ్లపై నీరు నిలిచిపోతోంది. ఫలితంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలు, కార్యాలయాలకు వెళ్లే ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్న పరిస్థితి నెలకొంది.

**భూ ఆక్రమణలే సమస్యకు మూలమా?**

కాలనీవాసుల ఆరోపణల ప్రకారం, ప్రభుత్వ భూములు మరియు రహదారి పరిధిలోని స్థలాలను కొందరు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడం వల్ల రోడ్డు వెడల్పు గణనీయంగా తగ్గిపోయింది. రోడ్లకు ఆనుకుని ప్లాట్లు, ఇతర నిర్మాణాలు చేపట్టడంతో వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడిందని వారు చెబుతున్నారు. దీంతో ప్రతి వర్షం సమయంలో నీరు రహదారులపైకి చేరి ట్రాఫిక్ సమస్యలకు దారితీస్తోందని పేర్కొంటున్నారు.

**ఏళ్లుగా సమస్య.. స్పందించని అధికారులు**

ఈ సమస్య కొత్తది కాదని, అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య తీవ్రత పెరిగిన ప్రతిసారి తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని విమర్శిస్తున్నారు.

**ప్రజలకు తప్పని ఇబ్బందులు**

వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. రోడ్లపై నిలిచే నీటితో వాహనాలు నెమ్మదిగా కదలాల్సి వస్తుండటంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. అత్యవసర సేవలకు వెళ్లే వాహనాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో రహదారిపై నీరు నిలిచిపోవడంతో ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**శాశ్వత పరిష్కారమే మార్గం**

భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా ఉండాలంటే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని, వర్షపు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని కాలనీవాసులు కోరుతున్నారు. అలాగే రహదారి పరిధిలో జరిగిన ఆక్రమణలను గుర్తించి తొలగించడం, రోడ్డు విస్తరణ చేపట్టడం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ చర్యలు చేపడతారా? లేక ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి కొనసాగుతుందా అనే ప్రశ్నలు ప్రస్తుతం కైసర్‌నగర్ వాసుల నుంచి వినిపిస్తున్నాయి.

# దౌల్తాబాద్ మండలానికి చెందిన ఉద్యమ నాయకుడు
# అంతారం రవికుమార్ అక్రమ అరెస్ట్ హేయనీయం

**దాడిని ఖండించిన కొడంగల్ నియోజకవర్గ నాయకులు**

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి**








**తెలుగు జ్యోతి న్యూస్** దౌల్తాబాద్ :: వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం అంతారం గ్రామానికి చెందిన ఉద్యమ నాయకుడు అంతా రం రవికుమార్ కి అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని కొడంగల్ నియోజకవర్గ ఉద్యమ నాయకులు, తదితరులు తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాద్ చిక్కడపల్లి లైబ్రరీ నుంచి మహా ధర్నాకు బయలుదేరిన నిరుద్యోగులు, నిరుద్యోగ సంఘం నాయకులను పోలీస్ లు లాఠీఛార్జ్ చేసి అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఉద్యమ నాయకులు, విద్యార్థి నాయకులపై దాడి చేయడం ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండలానికి చెందిన పలువురు తీవ్రంగా ఖండించారు. మరో వైపు కొడంగల్ మున్సిపల్, 2వ వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధు సూధన్ యాదవ్ విద్యార్థి నాయకులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఎస్.బి.ఐ ఆర్ ఎస్ ఈ టి ఐ) లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు

**శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన టీజీఐ ఐ సీ ,చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.**





**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 13 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ( ఎస్ బి ఐ ఆర్ ఎస్ ఈ టి ఐ) సంగారెడ్డిలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మగ్గం శిక్షణ పూర్తిచేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం రాజేష్ కుమార్ పుష్పగుచ్ఛంతో శ్రీమతి నిర్మల జగ్గారెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం శిక్షణార్థులందరూ కలతాల ధనులతో ఆమెకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యూటీ పార్లర్ శిక్షణ పొందుతున్న 34 మంది శిక్షణార్థులు రూపొందించిన బ్రైడల్ మేకప్ ప్రదర్శనను శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి తిలకించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి గెటప్, భారతమాత గెటప్తో పాటు వివిధ సాంప్రదాయ అలంకరణలతో శిక్షణార్థులు చేసిన ప్రదర్శనలు ఆమెను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం రాజేష్ కుమార్, సమస్త కార్యకలాపాలు శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. ఎస్ బి ఐ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో గ్రామీణ యువతకు పూర్తిగా ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని శిక్షణతో పాటు భోజన, వసతి హాస్టల్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. సంస్థలో శిక్షణ పొందిన వారిలో అధిక శాతం మంది స్వయం ఉపాధి లేదా ఉపాధి అవకాశాలు పొందుతూ జీవితంలో స్థిరపడుతున్నారని వివరించారు. ఈ విషయాలను తెలుసుకున్న శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి సమస్త సేవలను ప్రశంసిస్తూ, గ్రామీణ యువత అభివృద్ధికి కృషి చేస్తున్న డైరెక్టర్ ఎం రాజేష్ కుమార్ ను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విషయ విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఆడపిల్ల అబల కాదు ఆదిపరాశక్తి అని కొనియాడుతూ, ప్రతి మహిళా స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడ అన్యాయం జరిగినా ధైర్యంగా ప్రశ్నించాలని, తమ హక్కుల కోసం నిలబడాలని సూచించారు. శిక్షణార్థులు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను మధ్యలో వదిలేయకుండా నిరంతరం సాధన చేస్తూ స్వయం ఉపాధి ద్వారా గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ సేవలను వరించుకుంటూ, ఆమె నాయకత్వం మహిళలకు పూర్తిదాయకమని తెలిపారు. మహిళలు తమ ప్రతిభను నమ్ముకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శిక్షణార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్ నాయక్, సంస్థ కోఆర్డినేటర్ శివశంకర్, నర్సింలు, జే ఆర్ పి లక్ష్మి ప్రియ, దుర్గా, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# తొగర్ పల్లి ఎర్ర కాలువ వాగు నుంచి మల్కాపూర్ పెద్ద చెరువుకు వరద ప్రవాహం.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 13 సంగారెడ్డి తెలుగు జ్యోతి ప్రతినిధి.** సంగారెడ్డి నియోజకవర్గం, కొండాపూ ర్ మండలంలో భారీ వర్షం మరియు ఈదురుగా గాలులు రావడంతో, కొన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు పడిపో వడంతో విద్యుత్ అంతరా యం ఏర్పడిందన్నారు. భారీ ఈదురు గాలులు రావడంతో చెట్లు విరిగిపోవడం జరిగింది, మల్కాపూర్ పెద్ద చెరువులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. కొండాపూర్ మండలం పైన ఉన్న ప్రాంతం లో కూడా వర్షాలు కోరదంతో పైనుంచి వాగుల్లో వరదలు ప్రవహిస్తూ మల్కాపూర్ పెద్ద చెరువులోకి వరదలు వాగులు రావడం జరుగుతుంది. ఈ విషయాన్ని కొండాపూర్ మండలం గ్రామాల ప్రజలు తెలియజేసినారు.

# గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**తెలుగు జ్యోతి న్యూస్ 13 జూన్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.** గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, వంటేరు ప్రతాపరెడ్డి జన్మ దినం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు తెలం గాణ జాతిపిత మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర రావు ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్న వంటేరు ప్రతాపరెడ్డి. వారి తోపాటు ప్రతాపరెడ్డి తనయుడు యువనేత వంటేరు విజయవర్ధన్ రెడ్డి ఉన్నారు. ప్రతాప రెడ్డి జన్మదిన వేడుకలు గజ్వేల్ ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు శాలువాలతో సత్కరించి పూల గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటున్న ప్రజానాయకుడు ప్రతాపరెడ్డి గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగజేయాలని భగవంతుని వేడుకున్నారు. గజ్వేల్ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పేదల పెన్నిధి, గజ్వేల్ నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడు, ఆపదైన ఆనందమైన అన్న అంటే చాలు నేనున్నాను అంటూ ముందుకొచ్చే ప్రతాపరెడ్డి కి భగవంతుడి ఆశీస్సులు దీవెనలు ఎల్లకాలం ఉండాలని కోరుకున్నారు.

# తమిళనాడు మరియు కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్ చేతులమీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్న సామ్రాట్ గోవర్ధన్.




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 13 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా, 2004 సంవత్సరం నుండి ప్రస్తుతం వరకు సమాజ అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాలు చేయడం మూలంగా అలాగే కులహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో పని చేసినందుకు, అలాగే మత రహిత సమాజం కోసం అనేక రాష్ట్రాలలో పనిచేయడం వల్ల, గ్లోబల్ పీస్ యూనివర్సిటీ నా సేవలు గుర్తించి ఈ అసమానతమైన సమాజంలో నూతన సమాజం ఏర్పడాలనే సంకల్పంతో కృషిచేసిన నాకు ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, పంజాబ్ ముఖ్యమైన గౌరవ అతిథులు పాల్గొని నాకు ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, అలాగే కుల మత రహిత సమాజం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేసిన సామ్రాట్ గోవర్ధన్.

